

కౌంటింగ్ ప్రక్రియకు బయలుదేరి వెళ్లిన సబ్ కలెక్టర్,డీఎస్పీ

RK అగ్ని న్యూస్
The Power Of Truth
9441533080 - 8309890844
జూన్ : 04 మంగళవారం సంపుటి : 28 సంచిక : 136



# గీత దాటితే తాట తీస్తాం - ఎపి డీజీపీ గుప్తా

అగ్ని న్యూస్,అమరావతి: సోషల్ మీడియా వేదికగా బెదిరింపులకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తప్పవు అని, కౌంటింగ్ తర్వాత మీ అంతు చూస్తామంటూ సోషల్ మీడియా వేదికగా ప్రత్యర్థి శిబిరాలకు సవాలు విసురుతున్న వారిపై డేగ కళ్ళతో నిఘా ఉంచామని ఎపి డీజీపీ గుప్తా తెలిపారు.వ్యక్తిగత దూషణలకు పాల్పడుతూ ఉద్రిక్తతలు సృష్టిస్తే, అలాంటి వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.ఐటీ యాక్ట్ కింద కేసులు నమోదు చేస్తాం రౌడీ షీట్లు ఓపెన్ చేస్తాం అని అన్నారు.పీడీ యాక్ట్ ప్రయోగించడం వంటి కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.పోస్టులు ఎవరి ప్రోద్భలంతో పెడుతున్నారో కూడా విచారణ చేస్తాం అని,రెచ్చగొట్టే పోస్టులను, ఫోటోలను ,వీడియోలను వాట్సాప్ స్టేటస్ గా పెట్టుకోవడం ,షేర్ చేయడం కూడా నిషిద్ధం అని అన్నారు.

## గ్రూప్ అడ్మిన్ లు అలెర్ట్ గా ఉండాలి...

సోషల్ మీడియా పోస్టులపై పోలీస్ శాఖ నిరంతర నిఘా ఉంటుంది అని డీజీపీ గుప్తా తెలిపారు. గీత దాటితే తాట తీస్తా అని హెచ్చరించారు.

# సంయమనం పాటించి పోలీసులకు సహకరించండి




## - డి.ఎస్.పి బాలసుందర్రావు

అగ్ని న్యూస్,మార్కాపురం: సబ్ డివిజన్ పరిధిలోని ప్రజలు, వ్యాపారస్తులు వివిధ పార్టీల శ్రేణులు మంగళవారం జరగనున్న సార్వత్రిక ఎన్నికల కౌంటింగ్ నేపథ్యంలో ఎటువంటి అల్లర్లకు గొడవలకు తావు లేకుండా ఉండేందుకు స్వచ్ఛందంగా రేపు నిర్వహించుకోనున్న పనులను ఒక్కరోజు వాయిదా వేసుకోవాలని మార్కాపురండి.ఎస్.పి బాలసుందర్రావు సూచించారు.సబ్ డివిజన్ పరిధిలో పోలీస్ బందోబస్తు విస్తృతంగా చేపట్టడం జరిగిందని, అలాగే మొబైల్ వాహనాలు డ్రోన్ కెమెరాలతో సబ్ డివిజన్ పరిధిలో పటిష్ట బందోబస్తు ఏర్పాటుచేయడం జరిగిందని ఎవరైనా పోలీస్ వారికి వ్యతిరేకంగా ప్రవర్తించినచో అట్టి వారిపై కఠినమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని డి ఎస్ పి హెచ్చరించారు.ప్రజలు సంయమనం పాటించి పోలీసులకు సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.కౌంటింగ్ అనంతరం విజయోత్సవ ర్యాలీలకు అనుమతి లేదని స్పష్టం చేశారు.

# శ్రీశైలం లో మునిగిన సత్రాలు



- కుండపోతగా వర్షం

అగ్ని న్యూస్,శ్రీశైలం: శ్రీశైల క్షేత్రం ఆదివారం రాత్రి భయంకరమైన వర్షం కారణంగా విలవిలలాడింది. కుండపోతగా వర్షం కురియడంతో వాగులను తలపించేలా నీరు కొండల మీద నుంచి శ్రీశైలం లోకి చేరింది. అర్ధరాత్రి ఒంటి గంట సమయంలో భారీగా వరద నీరు చేరడంతో కరివెన సత్రం లోని పాత భవనం నీట మునిగి పోయింది.దాదాపు రెండు అడుగుల మేర నీరు రావడంతో సత్రంలోని గ్యాస్ సిలిండర్ లు నీటి ప్రవాహానికి కొట్టుకుపోయాయి. కింద గదుల్లో ఉన్న యాత్రికులను వెంటనే సురక్షిత గదులలో కి మార్చడం తో ఎటువంటి ఇబ్బందీ లేకుండా తప్పింది. ఇటీవల కాలంలో ఇంత భారీ వర్షాలు చూడలేదు అని స్థానికులు చెబుతున్నారు.

## కౌంటింగ్ ప్రక్రియకు బయలుదేరి వెళ్లిన సబ్ కలెక్టర్,డీఎస్పీ

మొదటి పేజి తరువాయి

అగ్ని న్యూస్,మార్కాపురం: ఒంగోలులో నేడు జరుగనున్న ఎన్నికల కౌంటింగ్ ప్రక్రియకు సబ్ కలెక్టర్ రాహుల్ మీనా, డీఎస్పీ బాల సుందర రావు, తహసిల్దార్ లు సోమవారం బయలుదేరి వెళ్లారు. వీరితో పాటుగా పార్టీ ప్రతినిధులు వైయస్సార్సీపి పార్టీ ఎలక్షన్ ఇంచార్జ్ పత్తి రవిచంద్ర, తెలుగుదేశం పార్టీ నుంచి తాళ్లపల్లి సత్యనారాయణ స్వతంత్ర అభ్యర్థులు ఉన్నారు.

## త్రిపుర సుందరీదేవి ఆలయంలో ఎరిక్షన్ బాబు ప్రత్యేక పూజలు



అగ్ని న్యూస్, త్రిపురాంతకం: పట్టణంలోని శ్రీ బాల త్రిపుర సుందరీదేవి ఆలయంలో యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి గూడూరి ఎరిక్షన్ బాబు, టీడీపీ కూటమి శ్రేణులు సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. మంగళవారం కౌంటింగ్ లో టీడీపీ కూటమి గెలుపొందాలని కోరుతూ త్రిపురాంతకేశ్వర స్వామి, బాల త్రిపుర సుందరీదేవి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో టీడీపీ కూటమి నాయకులు పాల్గొన్నారు.




## కంభం సర్కిల్ పరిధి లోని ప్రజానీకానికి పోలీసు వారి హెచ్చరిక




అగ్ని న్యూస్, కంభం: జూన్ 4వ తారీఖున జరుగు సార్వత్రిక ఎన్నికల కౌంటింగ్ సందర్భంగా కంభం సర్కిల్ పరిధి నందు ఎలాంటి అవాంఛనీయ సంఘటన లు జరగకుండా ముందస్తు చర్యలో భాగంగా కంభం సర్కిల్ పరిధి నందు 144 సెక్షన్ మరియు 30 పోలీస్ యాక్ట్ అమల్లో ఉందని నలుగురు అంతకంటే ఎక్కువగా ఎక్కడ గుమిగుడి ఉండరాదని కంభం సర్కిల్ ఇన్స్పెక్టర్ రామ కోటయ్య తెలిపారు.కంభం సర్కిల్ పరిధి లోని కంభం, బేస్తవారిపేట, అర్ధవీడు అంతా సీసీ కెమెరా నిఘాలో ఉంటుందని జూన్ 3 వ తేదీ రాత్రి నుండి 4 వ తేదీ రాత్రి వరకు కంభం సర్కిల్ పరిధిలో రెస్టారెంట్లు కానీ, హెూటల్స్ కానీ లాడ్జీలు అన్ని మూసి వేయాలని ఎక్కడ గాని బహిరంగ భోజనాలు కానీ , సంబరాలు కాని చేయరాదనీ లాడ్జిల్లో, కళ్యాణ మండపాల్లో వేరే ప్రాంతాలకు చెందిన వ్యక్తులు ఉండరాదని హెచ్చరించారు. జూన్ 6 వ తేదీ వరకు ఎటువంటి ఉత్సవాలు కానీ సంబరాలు కాని చేయుటకు పర్మిషన్ లేదని ఎవరైనా రెచ్చగొట్టే విధంగా మాట్లాడటం కానీ బాణా సంచాలు కాల్చడం కానీ చేయరాదని ఎవరైనా ఈ పోలీస్ వారి ఉత్తర్వులు పాటించ నట్లయితే వారిపై ఖచ్చితంగా చట్టపరమైన చర్యలు తీసుకొని రౌడీ షీట్స్ ఓపెన్ చేస్తామని హెచ్చరించారు.



## నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు

అగ్ని న్యూస్,కొనకనమిట్ల:నేడు జరిగే సార్వత్రిక ఎన్నికల కౌంటింగ్ సందర్భంగా మండలంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటన లు జరగకుండా ముందస్తు చర్యలో భాగంగా పట్టణం నందు 144 సెక్షన్ మరియు 30 పోలీస్ యాక్ట్ అమల్లో ఉన్నందున నలుగురు అంతకంటే ఎక్కువగా ఎక్కడ గుమిగూడి ఉండరాదని ఎస్సై మాధవ్ తెలిపారు. కె.కె.మిట్ల మండలం అంతా సీసీ కెమెరా నిఘా లో ఉన్నదని జూన్ 3 వ తేదీ రాత్రి నుండి 4 వ తేదీ రాత్రి వరకు కె.కె.మిట్ల మండల రెస్టారెంట్లు కానీ, హెూటల్స్ అన్ని మూసి వేయాలని సూచించారు.గ్రామాలు నందు ఎక్కడ గాని బహిరంగ భోజనాలు కానీ , సంబరాలు కాని చేయరాదని లాడ్జిల్లో, కళ్యాణ మండపాల్లో వేరే ప్రాంతాలకు చెందిన వ్యక్తులు ఉండేందుకు వీలు లేదని జూన్ 6 వ తేదీ వరకు ఎటువంటి ఉత్సవాలు కానీ సంబరాలు కాని చేయుటకు పర్మిషన్ లేదను తెలిపారు. ఎవరైనా రెచ్చగొట్టే విధంగా మాట్లాడటం కానీ బాణాసంచాలు కాల్చడం కానీ చేయరాదని ఎవరైనా ఈ పోలీస్ వారి ఉత్తర్వులు పాటించనట్లయితే వారిపై ఖచ్చితంగా చట్టపరమైన చర్యలు తీసుకోబడునని ఎస్సై తెలిపారు.

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో :
అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy



# గెలుపు ఓటములను సమానంగా తీసుకోవాలి

## - అర్బన్ సీఐ సోమయ్య

అగ్ని న్యూస్, గిద్దలూరు: నేడు జరిగే సార్వత్రిక ఎన్నికల కౌంటింగ్ సందర్భంగా పట్టణము నందు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు చర్యలో భాగంగా పట్టణం నందు 144 సెక్షన్ 30 పోలీస్ యాక్ట్ అమల్లో ఉన్నందున నలుగురు అంతకంటే ఎక్కువగా ఎక్కడ గుమిగూడి ఉండరాదనీ సూచించారు. గిద్దలూరు పట్టణం అంతా సీసీ కెమెరా నిఘా లో ఉందని జూన్ 3 వ తేదీ రాత్రి నుండి 4 వ తేదీ రాత్రి వరకు గిద్దలూరు పట్టణంలో రెస్టారెంట్లు కానీ, హొటల్స్ కానీ లాడ్జీలు అన్ని మూసి వేయాలని పట్టణం నందు ఎక్కడ గాని బహిరంగ భోజనాలు కానీ , సంబరాలు కాని చేయరాదనీ లాడ్జిల్లో, కళ్యాణ మండపాల్లో వేరే ప్రాంతాలకు చెందిన వ్యక్తులు ఉండరాదనీ జూన్ 6 వ తేదీ వరకు ఎటువంటి ఉత్సవాలు కానీ సంబరాలు కాని చేయుటకు అనుమతులు లేవని ఎవరైనా రెచ్చగొట్టే విధంగా మాట్లాడటం కానీ బాణాసంచాలు కాల్చడం కానీ చేయరాదు. ఎవరైనా ఈ పోలీస్ వారి ఉత్తర్వులు పాటించనట్లయితే వారిపై ఖచ్చితంగా చట్టపరమైన చర్యలు తీసుకొని రౌడీషీట్స్ ఓపెన్ చేయబడునని హెచ్చరించారు.గెలుపు ఓటములను సమానంగా తీసుకోవాలి అని అన్నారు.

# అప్రమత్తతతోనే ఎయిడ్స్ నివారణ

## - జిజిహెచ్ సూపరింటెండెంట్ సావిత్రి



అగ్ని న్యూస్,మార్కాపురం: అప్రమత్తత వలననే ఎయిడ్స్ వ్యాధిని నివారించవచ్చని మార్కాపురం జిజిహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ పి సావిత్రి అన్నారు. సోమవారం జిజిహెచ్లో ఆంధ్రప్రదేశ్ ఎయిడ్స్ నియంత్రణా సంస్థ ( ఏపిసాక్స్), డాప్కు ఆధ్వర్యంలో జిల్లా గవర్నమెంటు జనరల్ హాస్పిటల్ నందు గల ఏఆర్ కేంద్రంలో ఇండెక్స్ టెస్టింగ్ హెల్పింగ్ డెస్కును సోమవారం జిజిహెచ్ సూపరింటెండెంట్ పి సావిత్రి ప్రారంభించారు. ఈ సందర్భముగా ఆమె మాట్లాడుతూ హెచ్ఐవి వ్యాధిగ్రస్తుల జీవిత భాగస్వాములకు వారి పిల్లలకు హెచ్ఐవి పరీక్షలు, ఏఆర్టి కేంద్రంలో నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ఈ అవకాశాన్ని హెచ్ఐవి వ్యాధిగ్రస్తులు వినియోగించుకోవాలని సరైన సమయంలో పరీక్షలు చేయించుకోవాలని ఆమె కోరారు. మెడికల్ ఆఫీసర్లు డాక్టర్ హర్షవర్ధన్రెడ్డి,సి సాయికిరణ్ రెడ్డిలు మాట్లాడుతూ హెచ్ఐవి వ్యాధికి గురై ఏఆరి మందులు వాడుతున్న వారి జీవిత భాగస్వాములను, వారి పిల్లల హెచ్ఐవి స్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. అందులో భాగంగా హెచ్ఐవి బాధితులకు సమయం మరియు శ్రమను తగ్గించేందుకు ఏఆరి కేంద్రంలోనే ఉచితంగా హెచ్ఐవి పరీక్షలు నిర్వహించే ఇండెక్స్ టెస్టింగ్ డెస్క్ కార్యక్రమం ప్రారంభించడం జరిగిందన్నారు. ఈ వ్యాధి ఒకరి నుంచి మరొకరికి సోకకుండా తగు జాగ్రత్తలు తీసుకోవడం చాలా అవసరమని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎంఓ రామచంద్రరావు, డిప్యూటీ సూపరింటెండెంట్ శ్రీనివాసరావు, ఎఆరి కౌన్సిలర్లు ఎం పోతురాజు, ఎం రామారావు, కె మహాలక్ష్మి, రాజు, పి. లక్ష్మీరెడ్డి, మహేశ్వరీ, లక్ష్మీదేవీ, డేటా మేనేజర్లు శ్రీనివాసులు,ఎన్ మురళీ విహాన్ ఓఆర్ డబ్ల్యు చంద్రావతి, వైఆర్ కేర్ లక్ష్మి సిహెచ్ఎస్ నరేష్,షేరిండియా డేటా ఆపరేటర్ ఎం వెంకటేశ్వర్లు, వెంకటపతి తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల మానసిక అభివృద్ధికి వేసవి శిక్షణ కేంద్రాలు తోడ్పాటు



అగ్ని న్యూస్,మార్కాపురం: శ్రీ కోడి రామమూర్తి క్రీడా సాంస్కృతిక సేవా సంఘం నెల రోజులపాటు నిర్వహించిన శిక్షణ తరగతులు ముగింపు వేడుకలు బాలుర ఉన్నత పాఠశాలలో సంస్థ అధ్యక్షులు ఎన్నిక నాగేశ్వరరావు అధ్యక్షతన కాళంగి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాల్గొన్న తర్లుపాడు ఎంఈఓ బుర్రి చంద్రశేఖర్ మాట్లాడుతూ వేసవి సెలవులు వృధా కాకుండా విద్యార్థులు, యువత వారికి నచ్చిన అంశాలలో శిక్షణ పొందడం, అందులో ప్రావీణ్యం పొందడం మానసిక శారీరక పరిపక్వతకు పునాది అన్నారు. మరో ముఖ్య అతిథి ఈ ఓ పి ఆర్ డి బి. బాలకృష్ణ మాట్లాడుతూ ఉచితముగా ఇటువంటి క్రీడా నటన నృత్యాలను నేర్పడం ఆశ్చర్యకరమైన అంశమని సమాజాభివృద్ధి కాంక్షించే ప్రతి ఒక్కరు ఇటువంటి సేవా సంఘం నిర్వాహకులకు తోడ్పాటును అందించాలని తెలిపారు. తర్లుపాడు జడ్పీ హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు ఎం సుధాకర్ మాట్లాడుతూ 28 సంవత్సరాల పాటు అనేక అభివృద్ధి కార్యక్రమాలు క్రీడా సాంస్కృతిక అంశాలు ఏర్పాటు చేయడం,నేర్పడం పోటీలు నిర్వహించడం శుభ పరిణామం అన్నారు. ప్రకాశం జిల్లా బాక్సింగ్ కోచ్ పాణ్యం వేణు మాట్లాడుతూ పశ్చిమ ప్రకాశం క్రీడా అంశాలలో ప్రభుత్వం వందల కోట్ల రూపాయలు ఖర్చు చేయుచున్నారని ఆసక్తిగా అవగాహన ఉన్నవారు అవకాశం వినియోగించుకోవాలని కోరారు.మార్కాపురం క్రీడా వికాస కేంద్ర నిర్వాహకులు బి వెంకటేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి తల్లి తండ్రి చదువుల పై 365 రోజులు ఒత్తిడి తేవడం,ట్రిబుల్ ఐటీ టార్గెట్ పెట్టడం సరికాదని విద్యార్థి సామర్థ్య స్థాయిని బట్టి చదవగలరని ఆటలు చిత్రలేఖనాలు ప్రతి ఒక్కరికి అవసరం అన్నారు. డాక్టర్ ఎం మాధవరావు మాట్లాడుతూ శిశువు ఎదుగుదలకు క్రీడలు ఎంతో అవసరం అని శిక్షణ వయసుతో నిమిత్తం లేకుండా శ్రీ కోడి రామమూర్తి సంఘం నిర్వహించడం అభినందనీయమని వీరి సేవలు ఇలాగే కొనసాగించాలని కోరారు. సాంప్రదాయ నృత్య శిక్షకురాలు కాలంగి లక్ష్మీ ప్రియాంక మాట్లాడుతూ క్రమశిక్షణతో కూడిన పట్టుదల ప్రతిభావంతులను తప్పక తయారవుతుందనీ తరతరాల భారతీయ నృత్య విధానం ప్రపంచ దేశాలకే తలమానిక మైనటువంటి వారసత్వ సంపద భారతదేశ ప్రజలందరికీ గర్వకారణం అన్నారు. మరో ముఖ్య అతిథి పిన్నిక శివ యాదవ్ మాట్లాడుతూ ఇంటి నుండి పెద్దరికం పద్ధతులను చిన్నారులకు నేర్పాలని అన్నారు.అనంతరం ప్రతిభావంతులకు బహుమతులు సర్టిఫికెట్లు అందజేశారు. ముందుగా చిన్నారులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అబ్బుర పరిచాయి. మార్కాపురం మున్సిపాలిటీ పరిధిలో పారిశుధ్య విభాగంలో విశిష్ట సేవలు అందించిన సచివాలయ ఉద్యోగి బి సుభాషిని, సంస్థ సభ్యులు సన్మానించారు.



# కౌంటింగ్ ఎఫెక్ట్.. అన్నీ బంద్

అగ్ని న్యూస్,కొమరోలు: సార్వత్రిక ఎన్నికల కౌంటింగ్ నేపథ్యంలో సోమవారం సాయంత్రం 6 గంటల నుండి నాలుగో తేదీ రాత్రి 10 గంటల వరకు కూడా అన్ని దుకాణాలను మూసివేయాలని ఎటువంటి దుకాణాలు తెరవకూడదని రెస్టారెంట్లు హొటళ్లు, టీ స్టాల్ లు ఊరి బయటనడిపే టీ స్టాల్లు, హొటల్స్ లాంటివి ఏవి తెరవకూడదని కొమరోలు సబ్ ఇన్స్పెక్టర్ మధుసూదన్ రావు కొమరోలు దుకాణదారులకు వ్యాపారస్తులకు సూచిస్తున్నారు. ప్రతి ఒక్క దుకాణము ప్రతి ఒక్క తోపుడు బండ్లు ఏవి కూడా రేపు ఉండకూడదని, అలాగే జనాలు ఎక్కువగా గుమి కూడదని, నాలుగో తేదీ రాత్రి10 గంటల వరకు ఎవరు గుంపులుగా బయట కనపడకూడదు అని ఆయన తెలిపారు. ఇందుకు విరుద్ధంగా ఎవరైనా ప్రవర్తిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.

అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy

RK అగ్ని న్యూస్ The Power Of Truth
04 మంగళవారం , జూన్ 2024

# ఎస్ఎస్సీ టాపర్స్ కి అభినందనల వెల్లువ



అగ్ని న్యూస్,మార్కాపురం: ఆర్యవైశ్య అఫీషియల్స్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్( అవోపా) వారి ఆధ్వర్యంలో శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవస్థానం నందు ఎస్ఎస్సీ టాపర్స్ కి అభినందన సభ జరిగినది. చీదెళ్ళ లక్ష్మణరావు అధ్యక్షతన అభినందన సభను ఏర్పాటు చేయడమైనది. ఈ సందర్భంగా అధ్యక్షుల వారు మాట్లాడుతూ ఎస్ ఎస్ సి లో మంచి మార్కులు సాధించిన మీరు జీవితంలో కూడా విజయాన్ని సాధించాలని, సమయాన్ని వృధా చేయకుండా కష్టపడితే మంచి ఫలితాలు సాధించవచ్చుని,క్లాస్ బుక్స్ ఏ కాకుండా గొప్ప వారి పుస్తకాలు చదవడంవలన విజ్ఞానం పెరుగుతుందని తెలియజేశారు. సెక్రటరీ జీవి సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ మారుతున్న టెక్నాలజీకి అనుగుణంగా నేర్చుకోవాలని తెలియజేశారు. మార్కాపురం టౌన్ లో 560 మార్కులు పైగా సాధించిన ఆర్యవైశ్య విద్యార్థులు 28 మందికి స్టడీ చైర్, స్టడీ పాడ్, మెమెంటో, మెడలు, వారి తల్లిదండ్రులను శాలువాతో సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు సూరే వెంకటేశ్వర్లు, ట్రెజరర్ పి కోటి మోహన్, ఆర్గనైజింగ్ సెక్రటరీ సిహెచ్ వి సుబ్బారావు, స్టేట్ కమిటీ మెంబర్ దేవి శెట్టి రాజశేఖర్, వాసవి విద్యానికేతన్ ప్రిన్సిపాల్ కందెపు రంగయ్య, కార్యవర్గ సభ్యులు ఐ ఎల్ నాగేశ్వరావు, రామ సుబ్బారావు, కేశవరావు, రామకృష్ణ, పిచ్చి రావు, శ్రీనివాస రావు, ఆదినారాయణ శెట్టి, లక్ష్మీనారాయణ, ప్రసాద్ రావు, మధుసూదన్ రావు, రామారావు పాల్గొన్నారు.

# టీడీపీ అభ్యర్థులు గెలవాలని కాటమరాజు కు ప్రత్యేక పూజలు



అగ్ని న్యూస్,పెద్దారవీడు: ప్రకాశం జిల్లా లో టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థుల విజయాన్ని కాంక్షిస్తూ పార్టీ నాయకులు సోమవారం మండలంలోని గుండంచర్ల సమీపంలో గల కాటమరాజు ఆలయం లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. యర్రగొండపాలెం ఎమ్మెల్యే గా గూడూరి ఎరిక్షన్, మార్కాపురం ఎమ్మెల్యే గా కందుల నారాయణరెడ్డి, గిద్దలూరు ఎమ్మెల్యే గా ముత్తుముల అశోక్ రెడ్డి, ఒంగోలు ఎంపీ గా మాగుంట శ్రీనివాసరెడ్డి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గెలుపొందాలని మొక్కుకున్నారు. 130 మంది ఎమ్మెల్యేలు,22 మంది ఎంపీలు కూటమి తరపున గెలవాలని కోరుకున్నట్లు నాయకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో గుండంచర్ల గ్రామం తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు చింతకుంట రాజేశ్వరరెడ్డి, ఒంగోలు పార్లమెంట్ తెలుగు యువత అధికార ప్రతినిధి నందిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, బోగెం శ్రీనివాసులు, రొక్కం వేమారెడ్డి, ఆరెపాటి వెంకటేశ్వర్లు, పాముల ఏనుతులు, పుచ్చకాయలు చిన్న నాగయ్య, అరెపాటి ఆంజనేయలు, పల్లెబొయిన మల్లయ్య, కత్తి పెద్ద పిచ్చ యల్లయ్య, గొరుము పెద్ద కాశయ్య, కిలియ పిచ్చయ్య, పాముల ఈశ్వరయ్య, ఇండ్ల తిరుపతిరెడ్డి, అరెపాటి రామయ్య, పంది కాటమయ్య, పంది రాజయ్య, కొండేటి కాశయ్య, బోగెం భగవంతుడు, దర్శనం మెషయ్య, దర్శనం ఏసెబు, మరియు తదితరులు పాల్గొన్నారు.

# కాపుల సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేయండి





- రాష్ట్ర కాపు సంఘ నాయకుడు నారాయణ ను కలిసిన గ్రేటర్ రాయలసీమ కాపు సంఘం నాయకులు, టిడిపి రాష్ట్ర పరిశీలకులు శాసనాల వీరబ్రహ్మం

అగ్ని న్యూస్, నెల్లూరు:కాపులు ఎదుర్కొంటున్న సమస్యలపై రాష్ట్ర కాపు సంఘం నాయకులు, నారాయణ విద్యాసంస్థల అధినేత, మాజీ మంత్రి పొంగూరు నారాయణ ను నెల్లూరులోని ఆయన కార్యాలయంలో కలిశారు. ఈ సందర్భంగా డిమాండ్లతో కూడిన వినతి పత్రం అందజేశారు. రాష్ట్రంలో జరిగిన శాసనసభ, పార్లమెంట్ ఎన్నికలలో తెలుగుదేశం-జనసేన- బి.జె.పి. కూటమి అభ్యర్థుల విజయం కోసం ఎన్నో కష్టనష్టాలకు ఓర్చి బలిజ సామాజిక వర్గం నాయకులు, కార్యకర్తలు కృషిచేసారని పేర్కొన్నారు. అధికార పార్టీ దౌర్జన్యాలు, దాడులు, అక్రమ పోలీస్ కేసులు,చట్టవిరుద్ధంగా భూములు, ఆస్తుల స్వాధీనం తదితర అనేక సమస్యలు, ఇబ్బందులకు గడచిన 5 సంవత్సరాల కాలంలో బలిజ సామాజిక వర్గం గురైనది అని ఆవేదన వ్యక్తం చేశారు. అనేక మంది బలిజ ఉద్యోగులు, వృత్తి నిపుణులు, వ్యాపారులు కూడా ఎన్నో ఇబ్బందులకు గురైయ్యారు. అయినప్పటికీ, ఆత్మ విశ్వాసం- ధైర్యంతో రాష్ట్రంలో రాజకీయ మార్పు కోసం బలిజ సామాజిక వర్గం గట్టిగా నిలబడింది అని అన్నారు.పొంగూరు నారాయణ రాజకీయంగా ముందుకు సాగేందుకు బలిజ సామాజిక వర్గం పూర్తి మద్దతు తెలుపుతోంది అని ,గ్రేటర్ రాయలసీమలోని 6 ఉమ్మడి జిల్లాలలో ఉన్న బలిజ సామాజిక వర్గం ప్రతినిధిగా మీ నాయకత్వాన్ని బలపరుస్తోంది అని హామీ ఇచ్చారు.గత 5 ఏండ్ల కాలంలో అనేక సవాళ్ళు, సమస్యలు మీరు ఎదుర్కొన్న సమయంలో బలిజ సామాజిక వర్గం మద్దతుగా నిలబడింది అని గుర్తు చేశారు.గ్రేటర్ రాయలసీమలో గణనీయ సంఖ్యలో జనాభా కలిగిన బలిజ సామాజిక వర్గం (ఇతర జిల్లాలలో కాపు, తెలగ పేరుతో) రాజకీయాలలో ఒక నిర్ణయాత్మక ఓటర్ల శక్తిగా ఉంటూ తెలుగుదేశం పార్టీని మొదటి నుంచి బలపరుస్తూ నమ్మకమైన ఓటు బ్యాంకుగా ఉందని, అయితే, గత కొంత కాలంగా వివిధ కారణాలతో బలిజల సామాజిక స్థితిగతులు దిగజారిపోతున్నాయి అని తెలిపారు.రాజకీయ అవకాశాలకు ఈ సామాజిక వర్గం నాయకులు పూర్తిగా దూరం అవుతున్నారని , సంక్షేమ, అభివృద్ధి పథకాలలో కూడా జనాభా నిష్పత్తి మేరకు వాటా అందటం లేదు అని వివరించారు.గ్రేటర్ రాయలసీమలోని 6 ఉమ్మడి జిల్లాలలో (10 నూతన జిల్లాలు) మొత్తం జనాభా 2 కోట్ల 40 లక్షలు కాగా వారిలో బలిజ సామాజిక వర్గం సుమారు 18 శాతంతో 45 లక్షల జనాభా అని , స్థానిక సంస్థలలో సర్పంచ్ మొదలుకొని జడ్.పి., మున్సిపాలిటీలు, వివిధ కార్పోరేషన్లు తదితర సంస్థలలో బలిజలకు రాజకీయ అవకాశాలు కల్పించి సామాజిక న్యాయం చేకూర్చాల్సిన అవసరం ఎంతైనా వుంది అని అభిప్రాయపడ్డారు.నూతన ప్రభుత్వంలో బలిజలకు న్యాయం చేకూర్చాలి అని డిమాండ్ చేశారు. నూతన ప్రభుత్వములో ప్రతి జిల్లాలో బలిజ సామాజిక వర్గానికి కొన్ని నామినేటెడ్ అవకాశాలు కల్పించాలని , స్థానిక సంస్థలలో సర్పంచ్, యం.పి.టి.సి, జడ్.పి.టి.సి, యం.పి.పి మరియు జడ్.పి చైర్మన్ తదితర పోస్టులలో కనీసం 10 శాతం స్థానాలు కేటాయించాలని,గ్రేటర్ రాయలసీమలోని బలిజల సంక్షేమం, అభివృద్ధి కోసం ప్రత్యేకంగా డెవలప్మెంట్ కార్పొరేషన్'ను ఏర్పాటు చేయాలని గతంలో అనేక దశాబ్దాలపాటు కులధృవీకరణ పత్రాలు కలిగి బి.సి రిజర్వేషన్ పొందిన గాజుల బలిజ, పెరిక బలిజ, ఈడిగ బలిజ, వాడ బలిజలకు కుల ధృవీక కాలము తిరిగి జారీ చేసి రిజర్వేషన్ వర్తింప చేయాలని ,వివిధ హస్టల్స్, గురుకుల ఆశ్రమ పాఠశాలలు, కళాశాలలు, స్టడీ సర్కిల్స్ లలో బలిజ విద్యార్థినీ, విద్యార్థులకు అడ్మిషన్లు కల్పించాలని యువతకు స్వయం ఉపాధి అవకాశాలకోసం రుణాలు ఇవ్వాలని,కాపు భవన్ (బలిజ భవన్) సత్వరం పూర్తి చేసి వాటి నిర్వహణకు కులస్థులతో కమిటీలు ఏర్పాటు చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో ప్రముఖ హైకోర్టు న్యాయవాది శివప్రసాద్, వరదరాజులు, తులసిరామ్, వి. కే. విశ్వనాథ్, ఓ.యం.రాందాస్ పాల్గొన్నారు.

అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy

# గిద్దలూరు నియోజకవర్గ ఫలితం 21 రౌండ్లలో..



అగ్ని న్యూస్, గిద్దలూరు: గిద్దలూరు నియోజకవర్గంలో ఎన్నికల కౌంటింగ్ ను 21 రౌండ్లు, 14 టేబుల్స్ గా నిర్వహించనున్నారు.మ్నొట్ట మ్నొదటగా పోస్టల్ బ్యాలట్ ఓట్లు లెక్కిస్తారు. అర్ధవీడు మండలం(బూత్ నెం.1 - 29), కంభం మండలం(బూత్ నెం.30 - 74), బేస్తవారిపేట మండలం(బూత్ నెం.75 - 129), రాచర్ల మండలం(బూత్ నెం.130 - 164), గిద్దలూరు రూరల్ %�బ% అర్బన్ మండలం (బూత్ నెం.165 - 243),కొమరోలు మండలం(బూత్ నెం.244 - 284) లుగా లెక్కించనున్నారు.ఏదైనా ఈ వి యం మిషన్ మధ్యలో సాంకేతిక సమస్యల వల్ల పనిచేయకపోతే ఆ బూత్ లో పోలైన వి వి యం ప్యాట్ ఓట్ స్లిప్ ల కౌటింగ్ నే అంతిమంగా పరిగణలోకి తీసుకుంటారు.

# నేడు వ్యాపార సంస్థలు బంద్

**- పట్టణంలో 144 సెక్షన్,సిఆర్పిసి 30 యాక్ట్ అమలు**




అగ్ని న్యూస్,పొదిలి: పట్టణంలో భద్రతా చర్యలలో భాగంగా 144 సెక్షన్,సిఆర్పిసి 30 యాక్ట్ ను అన్ని వ్యాపార సముదాయాలు, రెస్టారెంట్లు,హెటల్స్ మూసి వేయాలని పొదిలి ఎస్సై జి.కొటయ్య విజ్ఞప్తి చేశారు.కౌంటింగ్ సందర్బంగా శాంతిభద్రతల పై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశామని పట్టణంలో ర్యాలీలు గాని, బాణాసంచా కాల్చడం గాని,రంగులు చల్లుకొవడం నిషేదించినట్లు ఆయన తెలిపారు. నేడు జరగబోయే ఎన్నికల కౌంటింగ్ సందర్బంగా ప్రజలందరు శాంతిభద్రతల విషయంలో సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.అల్లర్లు సృష్టించడం గాని వివాదాలకు ప్రేరేపించటంగాని, గుంపులు గుంపులుగా తిరగడం గాని అలాంటి చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.



## కార్యకర్తలు హుందాగా వ్యవహరించాలి

### - వైకాపా జిల్లా అధ్యక్షుడు జంకె వెంకటరెడ్డి



అగ్ని న్యూస్,మార్కాపురం: జిల్లాలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అత్యధిక స్థానాలు గెలుస్తుందని, పార్టీ నాయకులు కార్యకర్తలు హుందాగా వ్యవహరించాలని, గెలిచినంత మాత్రాన విర్రవీగడం, ఓడిపోయినంత మాత్రాన ఆవేశానికి లోను కావడం మంచి పద్ధతి కాదని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు జంకె వెంకటరెడ్డి సూచించారు. ఎన్నికల ప్రక్రియలో కార్యకర్తలు చాలా చెమటోడ్చి పని చేశారని, అదే స్ఫూర్తితో కౌంటింగ్ ప్రక్రియను కూడా హుందాగా నిర్వహించుకోవాలని శ్రేణులకు మార్గదర్శనం చేశారు. గెలుపు ఓటములను సమానంగా స్వీకరించినప్పుడే రాజకీయాల్లో, ప్రజల్లో రాణిస్తారని ఈ సందర్భంగా ఆయన వ్యాఖ్యానించారు.

## ఫలితాలు ఎలా ఉన్నా... ఆందోళన వద్దు

### - వైకాపా రాష్ట్ర సహాయ కార్యదర్శి ఉడుముల



అగ్ని న్యూస్,యర్రగొండపాలెం: 2024 సార్వత్రిక ఎన్నికల ఫలితాలు ఎలా ఉన్నా అభిమానులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి, యర్రగొండపాలెం ఎయంసీ మాజీ చైర్మన్ ఉడుముల శ్రీనివాసరెడ్డి సూచించారు. ఫలితాలు మనకు అనుకూలంగా వస్తాయని, అలా రాకున్నా కార్యకర్తలు అభిమానులు ఆందోళన వ్యక్తం చేయకుండా సంయమనం పాటించాలని ఆయన హితవు పలికారు.క్షణికావేశంలో అల్లర్లకు పాల్పడితే జీవితం నాశనం అవుతుంది అని అన్నారు. ఫలితాల అనంతరం పోలీసుల సూచన మేరకు అందరూ సంయమనంతో వ్యవహరించాలని కోరారు.



# ప్రజలు పోలీసు సూచనలు పాటించాలి

## - డిఎస్పీ బాల సుందరరావు



అగ్ని న్యూస్, గిద్దలూరు: ప్రజలు ఎన్నికల ఫలితాల వేల పోలీసు సూచనలు పాటించాలి అని మార్కాపురం డిఎస్పీ బాల సుందరరావు పిలుపునిచ్చారు. జూన్ 4వ తేదీన జరుగు సార్వత్రిక ఎన్నికల కౌంటింగ్ సందర్భంగా గిద్దలూరు నియోజకవర్గ ప్రజలకు ఆయన సూచనలు చేశారు. 4వ తేదీన జరుగు ఎన్నికల కౌంటింగ్ సందర్భంగా 144 సెక్షన్, 30 పోలీస్ యాక్ట్ అమలు ఉన్నందున ప్రజలు సహకరించాలని డి.ఎస్.పి,సిఐ సోమయ్య విజ్ఞప్తి చేశారు.గిద్దలూరు పోలీస్ స్టేషన్ ఆవరణలో సోమవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో మార్కాపురం డిఎస్పీ బాలసుందర్రావు మాట్లాడుతూపట్టణమునందు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు చర్యలో భాగంగా పట్టణం నందు 144 సెక్షన్ మరియు 30 పోలీస్ యాక్ట్ అమల్లో ఉన్నందున నలుగురు అంతకంటే ఎక్కువగా ఎక్కడ గుమిగూడి ఉండరాదు అని అన్నారు. గిద్దలూరు పట్టణం అంతా సీసీ కెమెరా నిఘా లో ఉన్నది. జూన్ 3 వ తేదీ రాత్రి నుండి 4 వ తేదీ రాత్రి వరకు గిద్దలూరు పట్టణంలో రెస్టారెంట్లు కానీ, హెూటల్స్ కానీ లాడ్జీలు అన్ని మూసి వేయవలెను. పట్టణం నందు ఎక్కడ గాని బహిరంగ భోజనాలు కానీ , సంబరాలు కాని చేయరాదు. లాడ్జిల్లో, కళ్యాణ మండపాల్లో వేరే ప్రాంతాలకు చెందిన వ్యక్తులు ఉండరాదు. జూన్ 6 వ తేదీ వరకు ఎటువంటి ఉత్సవాలు కానీ సంబరాలు కాని చేయుటకు అనుమతి లేదని స్పష్టం చేశారు. ఎవరైనా రెచ్చగొట్టే విధంగా మాట్లాడటం కానీ బాణా సంచాలు కాల్చడం కానీ చేయరాదు అని అధికారులు తెలిపారు.



... Enter to Learn – Leave to Serve ...

ANDHRA KESARI VIDYA KENDRAM

AKVK

Junior, Degree & P.G. College

PRIVATE COLLEGE

Anjaiah Road, Ongole,
Prakasam Dist. A.P. 523 002
Cell : 833104 1187
833104 1188

ADMISSIONS OPEN 2024-2025




INTERMEDIATE
M.P.C C.E.C
Bi.P.C H.E.C
M.E.C M.L.T

DEGREE COURSES
B.Sc B.C.A
B.Com B.A

PG COURSES
M.Sc
M.Com



Printed, Published & Owned by K.V.RAMANA RAO, APTEL 0548/01/1997 SV Printers - Markapur.(K.Rama Krishna- 9441533080/ 8309890844)